మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 8 డిసెంబరు 2024 పేజీలు 8


# అన్ని హంగులతో సరికొత్త పార్క్ నిర్మాణం

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** అన్ని హంగులతో సరికొత్త పార్కు నిర్మాణం చేస్తున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణం లోని అయోధ్య నగర్ లో 30 లక్షల రూపాయల తో నూతన పార్క్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పార్క్

# 90 శాతం గ్యారెంటీలు పూర్తి

## - హైటెక్ బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తా - ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఆర్టీసీ బస్టాండ్ ఖాళీ స్థలంలో హైటెక్ బస్టాండ్ ఏర్పాటుకు మంత్రితో చర్చించడం జరిగిందని శాసన సభ్యులు ప్రస్తావించి ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ప్రజా పాలన విజయవత్సవాలలో భాగంగా ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిఎం యాదయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఇప్పటికే 90% పథకాలను అమలు చేయడం జరిగిందని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల లక్ష ఇరవై ఐదు వేల మంది ఉచితంగా ప్రయాణించడం జరిగిందని ఆర్టీసీ సంస్థకు డిపో పరిధిలో 42 లక్షలు ఆదాయం లభించినట్లు తెలిపారు. త్వరలో డిపోకు కొత్త బస్సులను మంజూరు చేయించడం జరుగుతుందని ఎలక్ట్రికల్ బస్సులతో పాటు సెమి లగ్జరీ బస్సులు త్వరలో ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ బాల సరస్వతి కౌన్సిలర్లు శ్రీనివాసులు నిజాం రాజ్ కుమార్ రెడ్డి సునీంద్ర సుల్తాన్ అమృత రెడ్డి తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థలం ఇస్తే పేటకు సైనిక్, నవోదయ పాఠశాలలు తీసుకొస్తా

## - ఎంపి డికె.అరుణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సహకరించి స్థలం కేటాయిస్తే నారాయణపేట కు సైనిక్ స్కూల్,నవోదయ పాఠశాల తీసుకువచ్చే బాధ్యత తనదేనని పాలమూ రు ఎంపి.డికె.అరుణ భరోసా ఇచ్చారు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రం లో ఎమ్మెల్యే పర్నిక రెడ్డి తో కలిసి ఎంపీ అరుణఅమృత్ స్కీమ్ 2.%శీ% వాటర్ సప్లై పథకం , పార్క్,కోట్లాది రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమృత్ వాటర్ స్కీమ్ పనులు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అమృత్ స్కీమ్ ద్వారా రాష్ట్రం లోని అన్ని మున్సిపాలిటీలకు కేంద్రం నిధులు ఇస్తున్నదని తెలిపారు.- అందరికి మంచినీళ్లు అందించాలన్న సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ సంకల్పించారనీ అన్నారు.పనులను త్వరితగతిన 10 నెలల సమయంలో ఈ పనులు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. సకాలంలో వినియోగం చేసుకోవకోకపోతే ఉపయోగం ఉండదనీ అన్నారు.అన్ని ఇళ్లకు నీళ్లు ఇవ్వ బోతున్నామనీ తెలిపారు.ఈ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలనీ లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా పి ఎం. ఆవాస్ యోజనకింద పెద్ద ఎత్తున ఇళ్లు రాబోతు న్నాయనీ తెలిపారు. మిగతా 2లో

# జిల్లాలోని చేనేత కార్మికులను ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటాం

- కొత్తకోట వెల్టూరు అమరచింత గ్రామాల్లో నేసిన చేనేత వస్త్రాలు ఇతర రాష్ట్రాలకు సరఫరా అవుతున్నాయి
- చాలాకాలం నుండి పెండింగ్ లో ఉన్న త్రిఫ్ట్ ఫండ్ ను కూడా విడుదల చేశాం
- చేనేత కార్మికుల సన్మాన సభలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని చేనేత కార్మికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శనివారం ఐ .డి. ఒ సి. సమావేశ మందిరంలో చేనేత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శన, చేనేత కార్మికుల సన్మాన కార్యక్రమంలో జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో వెల్టూరు, అమరచింత లో చేనేత కార్మికులు పనిచేస్తున్నారని, వారి నేసిన దుప్పట్లు ఇతర రాష్ట్రాలకు సైతం రవాణా అవుతాయని తెలియజేశారు. వెల్టూరు చేనేత సంఘానికి 240 లక్షల వర్కింగ్ క్యాపిటల్ గా ప్రతిపాదనలు పంపడం అయిందన్నారు. చేనేత కార్మికులకు ఎప్పటి నుంచో బకాయిలు ఉన్న త్రిఫ్ట్ ఫండ్ ను సైతం విడుదల చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో చేనేత రంగాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానని మిగతా 2లో

# పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి

## - రంగారెడ్డి గూడలో సీఎం కప్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా శనివారం రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ టోర్నమెంట్ ను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ముందుకు రాణించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహిస్తుందని అన్నారు. పిల్లలందరూ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని మంచి ప్రతిభను కనబరచి మీ పాఠశాలకి,గ్రామానికి, మంచి పేరును తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు క్రీడలు ప్రోత్సహించడం వల్ల వారిలో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని అన్నారు. రెండు రోజుల క్రితం గ్రామంలో 3 కోట్ల 50 లక్షలతో సబ్ స్టేషన్ కి శంకుస్థాపన చేశానన్నారు. మన గ్రామానికి మరిన్ని నిధులను తీసుకొచ్చి గ్రామాన్ని మరియు పాఠశాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు. మా నాన్న కర్ణాటక రాష్ట్రానికి బాక్సింగ్ ఛాంపియన్, అలాగే జావెలిన్ త్రోలో ఆ రోజుల్లోనే గోల్డ్ మెడలిస్ట్ అని గుర్తు చేశారు. పాఠశాలలో విద్యార్థులు క్రీడలతో పాటు విద్యాభ్యాసం సక్రమంగా అభ్యసించి మంచి ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్ని హంగులతో సరికొత్త పార్క్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)



అందరికీ చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. వీలైనంత త్వరగా పార్క్ అందుబాటులోకి వస్తుంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు రాణి రాజు, ఖాజా పాష, రాషెద్ ఖాన్, నాయకులు శరత్, అజ్మత్ అలి పాల్గొన్నారు.

## పాఠశాలలు తీసుకొస్తా

(మొదటి పేజీ తరువాయి)

ఈ దరఖాస్తులలో కడు బీదలు, వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలినీ సూచించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిధులను సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. ముందిపల్ చైర్మన్ అనసూయ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రాఘుపాల్,కమిషనర్ సునీత, కౌన్సిలర్లు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మహా నిరసన దీక్ష కార్య క్రమాన్ని విజయవంతం చేయాలి

### - జేఏసీ నాయకులు శ్రీశైలం ప్రకాష్



**నర్వ మేజర్ న్యూస్:** 317 జీవో వల్ల నష్టపోయిన ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ స్థానికత ఆధారంగా కేటాయింపులు జరపాలని కోరుతూ నేడు హైదరాబాదులో తలపెట్టిన మహా నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 317 జీవో బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ నాయకులు శ్రీశైలం,ప్రకాష్ లు అన్నారు.శనివారం నర్వ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరసన దీక్ష కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు.నేటి నిరసన దీక్ష కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో హాజరై తమ నిరసన తెలియజేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 317 జీవో బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ నాయకులు శ్రీశైలం, ప్రకాష్, మధుసూదన్ ,రాజు, రఘు, మన్యం,మురళీ ప్రసాద్, విజయ్ కుమార్, మల్లేష్ సురేష్,స్నేహ,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ ను సద్వినియోగం చేసుకోండి : ఈడీఎం విజయ్ కుమార్



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయం లో ఆధార్ కేంద్రం పునప్రారంభం కావడం జరిగిందని,ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట జిల్లా ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్ కుమార్ సూచించారు. శనివారం ఎంపిడిఓ కార్యాలయం లో ని ఆధార్ కేంద్రం తో పాటు మీ సేవ కేంద్రాలను డిస్ట్రిక్ట్ మేనేజర్ రాంమోహన్ తో కలిసి ఆకస్మికంగా తనికీ చేశారు. మండలం లోని వివిధ గ్రామాల ప్రజల సౌకర్యార్థం కోసం మల్లి ఆధార్ సేవలను ప్రజలలోకి తీసుకురావడం జరిగిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆధార్ సెంటర్‌లో అందిస్తున్నటువంటి పలు రకాల సేవలను గురించి ప్రజలకు వివరించారు. ప్రజలకు మరింత మేరుగైన సేవలను అందించాలనే సదుద్దేశం తో గ్రామాల లో కూడా నూతానంగా మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ నిబంధనల మేరకు ఎక్కడ కేటాయించిన మీ సేవ కేంద్రాలను అక్కడే నడిపించి ప్రజలకు సులభతరమైన సేవలను అందించాలన్నారు.

# నర్వ సొసైటీలో ఎలాంటి అక్రమాలు జరగలేదు

## పత్రిక సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ ఎల్ శ్రీనివాస్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ పిఎసిఎస్ సొసైటీలో ఇంతవరకు ఎలాంటి అక్రమాలు జరగలేదని పిఎసిఎస్ చైర్మన్ ఎల్ శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం నర్వ సింగిల్ విండో లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు, వీటివల్ల నర్వ సింగల్ విండో పై వీడియోలో వస్తున్న కర్ణాటక సన్నకారపు వరి కొని తెలంగాణలో బోనస్ కోసం విక్రయిస్తున్నారని ఆరోపణలతో కొందరు పనిగట్టుకొని రాజకీయ కుట్రలతో పారదర్శకంగా కొనసాగుతున్న నర్వ సొసైటీ పై బురద జల్లుతున్నారని అన్నారు. నర్వ సొసైటీలో నా ఆయంలో ఎలాంటి అవినీతికి పాల్పడలేదని తెలిపారు. ఎవరైనా అలా జరిగినట్లు ఆధారాలు తీసుకువచ్చి రుజువు చేస్తే ఎలాంటి వారినైనా చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షిద్దామని అన్నారు. అనవసరంగా రాజకీయం చేస్తూ సొసైటీ పై బురదల్లే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. ఇప్పటికీ మండలంలోని ఆయా క్లస్టర్లలోని 457 మంది రైతులతో 86653 బస్తాల ధాన్యాన్ని కొని ప్రభుత్వ అనుమతులు ఇచ్చిన రైసు మిల్లులకు పంపించామని తెలిపారు. ఒక్క లక్ష 49 వేల బస్తాలు వచ్చాయి, రైతులకు సరఫరా చేశామని తెలిపారు. రాజు పల్లి మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి మీడియాలో, నాకు 35 గోని సంచులు అడిగితే ఇవ్వలేదని మీడియాలో తెలిపారు, రాయికోడు నుండి కొత్తవి గోని బ్యాగులు తీసుకోలేదా, నీ వ్యక్తిగత విషయాలు ఉంటే మీరిద్దరూ చూసుకోవాలి గాని అనవసరమైన మాటలతో ఆరోపణలు చేయవద్దని తెలిపారు. ఒక రైతు వరి ధాన్యం లోడ్ చేయాలంటే ముందుగా వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత, ఓకే చెప్పి టోకెన్ ఇస్తేనే వారికి గని బ్యాగులు ఇచ్చి లోడ్ చేయించాక ట్రాక్ సీటు ఇస్తారు అన్నారు. ఈ సమావేశంలో విండో వైస్ చైర్మన్ లక్ష్మణ్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారుల అర్హత గుర్తింపు సర్వే

### - సర్వే అధికారులకు శిక్షణ కార్యక్రమం
### - ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి
### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కు జిల్లాలో గ్రామ, పంచాయతీ, మున్సిపాలిటి ల వారీగా నేటి నుండి (ఆదివారం) ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.శనివారం కలెక్టర్ కార్యాలయం లో మండల ప్రత్యేక అధికారులు,ఎం.పి.డి.ఓ.లు,పంచాయతీ కార్యదర్శులు,వార్డ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందిరమ్మ మొబైల్ యాప్ ఆవిష్కరణ చేశారని తెలిపారు ఆత్మగౌరవంతో బ్రతకాలనేది పేదల కల అని,ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం సర్వే యర్ లు సర్వే నిర్వహించాలని అన్నారు. సుమారు 500 మంది సర్వే యర్ లు సర్వే నిర్వహిస్తారని తెలిపారు.ప్రజాపాలన లో ఆరు గ్యారంటీ లలో భాగంగా ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులు జి.పి.వార్డ్ వారీగా కంప్యూటరీకరణ చేయడం జరిగిందని అన్నారు. ఇట్టి డేటా ఆధారంగా ఇంటింటి కి సర్వే యర్ తిరిగి లబ్ధి దారుల అర్హత లు నిర్ధారించడానికి సర్వే నిర్వహించి మొబైల్ ఆప్ లో వివరాలు,లబ్ధి



దారుని ఫోటో తో సహా ఆప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని అన్నారు అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు చెందాలనే ఉద్దేశంతో సాంకేతికత జోడించి యాప్ ను ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు విధి విధానాలను కూడా సరళీకృతం చేసి లబ్ధిదారులకు వెసులుబాటు కల్పించారని అన్నారు. ఇండ్ల లేని నిరుపేదలకు ప్రాధాన్యత వుంటుందని అన్నారు.ఇంటి నిర్మాణం కు 60 గజాలు ,400 చదరపు అడుగులలో ఇండ్ల నిర్మాణం స్థలం ఉండాలని అన్నారు. ప్రభుత్వ%శీ% ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు 5 లక్షల ఖర్చు చేస్తుందని, నూరు శాతం సబ్సిడీ అని తెలిపారు.నియోజక వర్గానికి మొదటి సంవత్సరం 3500 ఇండ్ల మంజూరు చేస్తారని, ఈ కార్యక్రమం 5 సంవత్సరాలు ఉంటుందని అన్నారు పేదలకు న్యాయం జరిగేందుకు తీసుకోవాల్సిన అన్ని నిర్ణయాలు ప్రభుత్వం తీసుకుంది. అత్యంత నిరుపేదలు మా మొదటి ప్రాధాన్యత వుంటుందని అన్నారు దళితులు, గిరిజనులు,ఒంటరి మహిళలు వ్యవసాయ కూలీలు,పారిశుధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెడర్స్ కు ప్రాధాన్యతగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,గృహ నిర్మాన పి.డి. వైద్యం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలోని చేనేత కార్మికులను ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. జిల్లా కలక్టర్ మాట్లాడుతూ చేనేత కార్మికులు ప్రస్తుతం సమాజంలో ఉన్న వ్యాపార పోటీని తట్టుకొని, నాణ్యమైన వస్త్రాలను తయారు చేయాలని, వారికి అవసరమైన సహకారం ప్రభుత్వం ద్వారా అందిస్తామని తెలిపారు. అనంతరం ప్రముఖ చేనేత కార్మికులను శాలువా, ప్రశంసా పత్రాలతో సన్మానం చేశారు. చేనేత రంగం పై పాఠశాలల్లో పెట్టిన వ్యాస రచన పోటీల్లో మొదటి ముగ్గురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం వస్త్ర ప్రదర్శనను సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ అధికారి గోవిందయ్య, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, కౌన్సిలర్ నక్క రాములు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీ కవితను కలిసిన జిల్లా జాగృతి బృందం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను హైదరాబాదులోని తన నివాసంలో శనివారం నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి భారత జాగృతి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దారమోని గణేష్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు, ఈ సందర్భంగా జిల్లా జాగృతి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవితకు పుష్పగుచ్చం అందజేశారు, భవిష్యత్తులో జాగృతి ఆధ్వర్యంలో చేయబోయే కార్యక్రమాలు, ప్రణాళికలను గురించి జిల్లా జాగృతి బృందానికి పలు సూచనలు చేసినట్లు గణేష్ తెలిపారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ భారత జాగృతి బృందం దారమోని గణేష్, చిలుక మంజుల, సుశీల, అల్లుడు కృష్ణ, ప్రియాంక, చెక్కరి పర్వతాలు గౌడ్, కృష్ణ, రవి, శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ప్రాథమిక హక్కులను పరిరక్షించుకుందాం

## 14న సమూహ రాష్ట్ర మహాసభలు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పరిరక్షించుకుందామని, అదే లక్ష్యంగా ఈనెల 14వ తేదీన నిర్వహిస్తున్న సమూహ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ తెలుగు సత్తయ్య, సభ్యులు ఉదయమిత్ర (యాదగిరి), బూరుపల్లి కృష్ణ యాదవ్, భీమ్ రాజ్ జహంగీర్ పాష, పిలుపునిచ్చారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో క్రౌన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించే ప్రథమ మహాసభలకు సంబంధించిన పోస్టర్ ను శనివారం స్థానిక అంబేద్కర్ కూడలిలోని మహాత్మ పూలే విగ్రహం వద్ద ఆవిష్కరించారు . ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతలు ఉద్దేశించిన ప్రాథమిక హక్కులు మతతత్వశక్తుల చేతుల్లో పడి అంతరించిపోతున్నాయని, వాటిని తక్షణమే కాపాడుకోవాలని అన్నారు. సమూహ సభల్లో రెండు రాష్ట్రాల ప్రముఖ కవులు, రచయితలు, మేధావులు పాల్గొంటారని తెలియజేశారు. జిల్లా నలుమూలల నుండి ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ శేఖర్, మల్లెబోయినపల్లి గోపాల్, యాదయ్య, బి వెంకటయ్య ( పరిమళ్) పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిజెపిని పటిష్టం చేయాలి

**బిజెపి సీనియర్ నేత నర్సన్ గౌడ్**

మరికల్ మేజర్ న్యూస్: గ్రామ గ్రామాన బిజెపిని పటిష్టం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని బిజెపి సీనియర్ నేత నర్సన్ గౌడ్ పిలుపునిచ్చారు.మరికల్ మండలం మాధవరం గ్రామంలోని 256, 257 బూత్ కమిటీలను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.ఈ ఎన్నికలు బిజెపి జిల్లా నాయకులు నర్సన్ గౌడ్, తిరుపతి రెడ్డి, మండల నాయకులు భాస్కర్ రెడ్డి, రాజేష్ యాదవ్, ఎం, వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగాయి.256 బూత్ కమిటీ అధ్యక్షులుగా డి, ఆంజనే యులు, ప్రధాన కార్యదరగా డి, శ్రీనివాసులు,257 బూత్ కమిటీ అధ్యక్షులుగా ఎం, సాయిరాం, ప్రధాన కార్యదర్శిగా ఎం, నరేష్, అలాగే భస్తిప్రముఖ్, మన్ కి బాత్ ప్రముఖ్ ,వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ లుగా, రమేష్, చేన్నకేశవులు, భీమన్న, బాలరాజ్, అరుణ్ కుమార్, మోనేష్, తిరుపతమ్మ, మన్నేమ్మ, రాజేష్, రాము, రాఘవేందర్, అనిల్ కుమార్ రెడ్డి, మోహన్ కుమార్, దేవరకద్ర శ్రీను, హరిజన్ ఈదప్ప, బాలస్వామి, శిరీష, వాసవి, తదితరులను ఎన్నుకున్నారు,ఈ కార్యక్రమంలో విజయ్ రెడ్డి, కుమ్మరి తిరుపతి, నిఖిల్, స్వామి, మహేష్, రామాంజనేయులు, బాలకృష్ణ, బాలస్వామి, రంజిత్, మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదవాలి

- **గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ**
- **నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదివినప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, కూరగాయలు, వంట సరుకులను ,బియ్యాన్ని, పరిశీలించారు.తాజాగా ఉన్న కూరగాయలను వంటకు ఉపయోగించాలని, పాడైన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వంటలో వద్దొద్దని సూచించారు. బియ్యాన్ని తీసుకునే ముందు పరిశీలించిన తర్వాతే తీసుకోవాలన్నారు, డ్రైనేజీ సమస్యను హాస్టల్ వార్డెన్ వివరించగా, త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.





పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వార్డెన్ కి సూచించారు. అనంతరం విద్యార్థులతో తరగతి గదిలో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పార్వతమ్మ తదితరులు ఉన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ కమిటీకి అభినందన

**ధరూర్ మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర ఇటీవలె వెలువడిన యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ లో గెలుపొందిన గద్వాల్ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్టెం పురుషోత్తం రెడ్డి గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.ప్రవీణ్ కుమార్ గద్వాల నియోజకవర్గం అధ్యక్షులు కుర్వ సురేష్ మల్దకల్ మండలం అధ్యక్షులు తిమ్మప్ప కేటి దొడ్డి మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ గట్టు మండలం అధ్యక్షుడు ఎం.డి.మహబూబ్ గద్వాల మండల ఉపాధ్యక్షుడు యుగేందర్,ధరూర్ మండల ఉపాధ్యక్షుడు టీ.పరుశం~ాములు కమిటీ సభ్యులు అందరూ ఎమ్మెల్యే ఈ అవకాశం మాకు ఇచ్చి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపి అనంతరం ఎమ్మెల్యేని సన్మానించిన యూత్ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపి, శాలువతో సన్మానించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సందర్భంగా గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి రాజకీయాల్లో ఇంకా ఉన్నత స్థాయి ఎదగాలి అని మనస్ఫూర్తి కోరుకుంటున్నాను తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలు ఎమ్మెల్యేకి కనబడవా?

### పోలీసులంటే మీ బానిసలనుకున్నరా.. పోలీసులు చట్టప్రకారం పనిచేయొద్దా

- **బహుజన ఉద్యోగుల పట్ల ఇష్టారీతిగా ప్రవర్తిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు!**
- **బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**



**మరికల్ మేజర్ న్యూస్:** చట్ట బద్ధంగా,రాజ్యాంగ బద్దంగా పని చేసే పోలీసు స్టేషన్లలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల పెత్తనమేంటని? బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టప్రకారం పని చేసే పోలీసులు కాంగ్రెస్ పార్టీ కి బానిసలుగా ఉండాలా? అంటూ ప్రశ్నించారు.పోలీసు స్టేషన్లలో జరిగే విషయాలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెప్పనందుకు మరికల్ ఎస్సై ని అధికార మదంతో బదిలీ చేయడమెంటన్నారు.అధికార మదంతో బహుజన ఉద్యోగుల పట్ల ఇష్టారీతిగా వేధిస్తే ఒరుసుకునే ప్రసక్తే లేదన్నారు. నారాయణ పేట గడ్డపై దొరల పెత్తనం ఇంకెన్నాలంటూ ప్రశ్నించారు.పార్టీ నాయకుల ఆగడాలపై ఎమ్మెల్యే దృష్టి పెట్టాలని,ఇలాగే కొనసాగితే ఎమ్మెల్యే కార్యాలయం ముందు బైటాయిస్తామని హెచ్చరించారు.

## ఐసిఐసిఐ ప్రతినిధి రవికుమార్ కు ఘన సన్మానం

**పాలమూరు మేజర్ న్యూస్:** ఐసిఐసిఐ ప్రతినిధి రవికుమార్ ను ఏనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ కుమారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో స్థాపించిన రైన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టంను శనివారం ఐసిఐసిఐ ప్రతినిధి రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ అరుణ కుమారి మాట్లాడుతూ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ తమ పాఠశాలలో ఉచితంగా స్థాపించడం సంతోషకర మని, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందన్నారు.వర్షపు నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలోకి చేరి మరలా ఉపయోగించడం వల్ల నీటిని ఆదా చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఝాన్సీ, ఉపాధ్యాయులు భాగ్యమ్మ, వేణుగోపాల్, విజయలక్ష్మి, జ్యోతి,సుజాత, శకుంతల,రమాదేవి, మెర్సీ,విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని అయ్యప్ప స్వాముల వినతి

నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: స్థానిక సత్యనారాయణ స్వామి మందిరం పక్కన వెలసిన అయ్యప్ప స్వామి ఆలయానికి వెళ్లేందుకు రోడ్డు సరిగా లేదని మరమత్తు పనులు వెంటనే చేపట్టాలని అయ్యప్ప స్వాములు శనివారం స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య ఆధ్వర్యంలో స్వాములు స్థానిక తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అయ్యప్ప స్వామి ఆలయం వెలసిన నాటినుండి నేటి వరకు రోడ్డు సరిగా లేదని రాత్రివేళలో స్వాములు ఆలయానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి రోడ్డు పనులను చేయాలని వారు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతేకాక వల్లంపల్లి గ్రామానికి వెళ్లేందుకు కూడా గ్రామ ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇందుకు స్పందించిన తాసిల్దార్ రోడ్లు పరిశీలించి మన మత్తు పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య తెలిపారు.



## బైరంకొండ బొడ్రాయి ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎంపీ.అరుణ,ఎమ్మెల్యే పర్ణిక



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా బైరంకొండలో శనివారం ఎంపీ డీకె అరుణ,ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి పర్యతించారు.గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట, బిడ్రాయి మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దారిపొడవునా ఎంపీ,ఎమ్మెల్యేకు గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడుపి.శ్రీనివాసులు,ఉపాధ్యక్షుడు సత్యయాదవ్ ,సత్య రఘుపాల్,మండల బిజెపి అధ్యక్షుడు సాయి బ న్న,మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం దంపతుల వివాహ మహోత్సవ వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో మాజీ శాసనసభ్యుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి సుచరిత దంపతుల వివాహ మహోత్సవ వేడుకలను శనివారం నాడు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఉదయము స్థానిక శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో వారి దాంపత్య జీవితం ఎల్లకాలం కళకళలాడి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వగృహంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు మక్తల్ మున్సిపల్ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్, మొగుళప్ప,జగ్గలి రాములు,మాగనూర్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి,మాజీ సర్పంచ్ ఉషనప్ప,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వన్నెకారి రాజు, జుట్ల సాగర్, పురుషోత్తం గౌడ్, ఈశ్వర్ యాదవ్, బండారి ఆనంద్,ఎండి సాదిక్, బాల్చేడు రాజు, సుతారి రవి, అక్రమ్, రాఘవేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోగల లబ్ధిదారులకు శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులు చిన్న వెంకటయ్య మరియు హుస్సేన్ లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగింది. సీఎంఆర్ ఎఫ్ చెక్కుల లబ్ధిదారులు మాట్లాడుతూ కష్ట కాలంలో పేదలను ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు ఎంతో సహాయంగా ఆదుకుంటుందని, సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా చాలామందికి లబ్ధి చేకూరుతుంది అని, ఇందుకు సహకరించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్, శ్రీరంగాపూర్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్, మద్దిలేటి, రాజా వర్ధన్,శివసాగర్, టైలర్ అంజి,తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పురవీధుల్లో ధ్వనించిన అయ్యప్ప నామస్మరణ

- హరిహర సుతుడితో త్రిమూర్తులకు పంచామృతాభిషేకం
- భక్తి పరవశం పరవశించిన భక్తజన బృందం
- జాతీయ రహదారిలో పదకొండు సంవత్సరాలుగా కొనసాగుతున్న అయ్యప్ప అన్నదాన క్షేత్రం







**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలో శ్రీ భూతనాధ అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో శుబ్రహ్మణ్య షష్టి పురస్కరించుకొని నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. గత 11 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం అయ్యప్ప మాలదరణ సమయంలో దీక్షా ధరుల కోసం ఏర్పాటుచేసిన శ్రీశ్రీశ్రీ భూతనాధ అయ్యప్ప అన్నదాన క్షేత్రంలో మహా పడిపూజ మహోత్సవం భక్తుల కోలాహలంగా కన్నుల పండుగగా కొనసాగింది. ముందుగా స్వామి వారి సన్నిధానంలో ఉదయం గణపతి హోమం అనంతరం అమ్మ భవాని శంకర ఆలయంలో ఏర్పాటుచేసిన నది జనాలాలు గల కలశలకు పండితుల వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. భాజా భజంత్రీలు నడుమ మంత్ర పఠనంతో పవిత్రత గావించిన నది జల కలశాలను మహిళా భక్తులు స్వీకరించి.. కావడ్లతో అయ్యప్ప స్వాములు భక్తి పరవశంలో స్వామి అయ్యప్ప.. శరణం అయ్యప్ప.. మణికంఠ మందారం.. గురుస్వాములు బంగారం అంటూ కరిమళవాసుడు అయ్యప్ప స్వామిని కొలుస్తూ అయ్యప్ప నామ స్మరణ చేసుకుంటూ పట్టణ చౌరస్తా నుండి స్వామివారి అన్నదాన క్షేత్రానికి చేరారు. ఈ మహా పడిపూజ కార్యక్రమం గురుస్వామి గోపాలకృష్ణ సమక్షంలో అయ్యప్ప స్వామితో పాటు త్రిమూర్తులకు పంచామృతాలతో అభిషేకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షలు చెప్పటిన చిన్నారి మణికంఠల సాంప్రదాయ నృత్యాలు , కోలాటాలు బొడ్డెమ్మలు పలువురిని ఆకర్షించాయి. ఈ మహా పడి పూజా కార్యక్రమంలో పేరుసోముల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఉపాసకులు శ్రీశ్రీశ్రీ రాం మోహన్ స్వామి వారు , అంబత్రయ క్షేత్ర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామివారు రైచూర్ సాలిమఠ పీఠాధిపతి శ్రీ సూగురయ్య మహా స్వామి పాల్గొంటారని శ్రీ గోపాలకృష గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా భూతనాథ అయ్యప్ప సేవా సమితి నిర్వాకులు మాట్లాడుతూ హరిహర సుతుడు అయ్యప్ప స్వామిని మండల కాలం పూజించటం ద్వారా సుఖసంతోషాలు కలుగుతాయని, శరణం అంటూ ఆశ్రయించిన వారిని వెన్నంటే ఉండి కాపాడే దైవం అయ్యప్ప స్వామి అని అన్నారు. గత రెండు దశాబ్దాల కాలంగా కమిటీ సభ్యులు భక్తి భావం సేవా నిరతితో నూతన ఆలయ నిర్మాణానికి అకుంఠిత కార్యదీక్షతో భూమి చేసి ముందుకు సాగుతున్న నేపథ్యంలో విరాళాలు అందించే భక్తులు ముందుకు రావాలని కోరారు. అయ్యప్ప పడి పూజ కార్యక్రమంలో పెద్దఎత్తున పాలు పంచుకున్న స్వాములు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు , ప్రధాన కార్యదర్శి పొగాకు అనీల్ , కోశాధికారి విశ్వనాథం గంగాధర్ , ఉపాధ్యక్షులు లింగేశ్వర్ , అర్చకులు జోషి రవికాంత్ , జంగం నటరాజ్, గంగాధర్ , అనీల్ , గురు స్వాములు ఉమా మహేశ్వర రెడ్డి , కందే నరేష్ , రఘూవేంద్ర చారి , మోహన్ రెడ్డి , కవీంధర్ రెడ్డి , మద్దిగట్ల బాలకృష్ణ , సత్యం సాగర్ , వేముల సుధాకర్ రెడ్డి , రాజశేఖర్ , భాస్కర్ రెడ్డి , రవి రెడ్డి , లక్ష్మీ నారాయణ యాదవ్ , జేసిబి భాస్కర్ , నరేష్ స్వామి , భాస్కర్ , రాజశేఖర్ , నితిన్ చారి , వేముల సంతోష్ , విశ్వనాథం సాయి భీమ కిషోర్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నర్వ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహణ






**నర్వ మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో స్థానిక నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి నాయకుడి మాదిరి ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ పద్ధతిలో మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగి ంది. సాధారణ ఎన్నికల నిర్వహణ ఎలా ఉంటుందో అదే విధంగా పోలింగ్ స్లిప్స్,కరపత్రాలు,మాదిరి బ్యాలట్ పత్రాలు ఉపయోగిస్తూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ముందు రోజు ప్రచారం నిర్వహించారు. సాధారణ ఎన్నికల ప్రక్రియను తలపించేలా ఫోటోలు ముద్రించిన బ్యాలెట్ పత్రాలు,పోలింగ్ బూత్స్,పోలింగ్ కంపార్ట్ మెంట్స్ మొదలైనవి ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు.పదవ తరగతి నుండి 6 మంది విద్యార్థినీ విద్యార్థులు లావణ్య, అనూష,అజహర్,రహీం, భూమిక,శివలీల లు అభ్యర్థులుగా పోటీ చేశారు.అత్యధిక ఓట్లను పొంది అజహర్ విజయం సాధించారు.ఎన్నికల సిబ్బంది అయిన పి.ఓ,ఏ.పి.ఓ, మరియు ఓ.పి.ఓ లుగా కూడా విద్యార్థులే వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి.మధుసూదన్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ ఎలా ఉంటుందో విద్యార్థులకు అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మన్యం, సురేష్ లు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు.రాబోయే మూడు,నాలుగేళ్లలో వయోజనులుగా మారి ఓటు హక్కును వినియోగించుకోబోతున్న చిన్నారులకు ఇది ఎంతో మేలు చేస్తుంది అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు నిర్వహిస్తూ విద్యార్థులకు సులభతరమైన పద్ధతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు మన్యం, రఘు, ప్రకాష్, రాజు, మల్లేష్, మురళి ప్రసాద్,శ్రీశైలం, సురేష్, విజయ్ కుమార్,స్వరూప, స్నేహ మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా పోలింగ్ కేంద్రాల ప్రకటన



నవాబుపేట్ మేజర్ న్యూస్: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం నిన్న శనివారం మండల పరిధిలోని54 గ్రామ పంచాయతీలలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాలను ప్రకటించినట్లు ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు,ఏ గ్రామానికి చెందిన జాబితా ఆ గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో అందుబాటులో ఉంటుందని,54 గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలను మండల పరిషత్ కార్యాలయంలోని నోటీస్ బోర్డ్ లో అన్ని గ్రామాల జాబితా అందుబాటులో ఉంటుందని,ఈ జాబితా విషయమై మండల స్థాయి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈనెల12న,నవాబుపేట్ మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఉంటుందని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల "యాప్"పరిశీలన



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ఇల్లులేని నిరుపేదలకు ఇల్లు అందించే పథకం"ఇందిరమ్మ ఇల్లు"ఈ పథకంలో అవకతవకలు జరగకుండా ఎవరైతే నిరుపేదలు ఉన్నారో వారికి న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ యాప్ ను అందు బాటులోకి తెచ్చింది.ఈ యాప్ ద్వారా ప్రతి గ్రామంలో లబ్ధిదారుడే ప్రత్యక్షంగా ఏలాంటి మధ్యవర్తి లేకుండా ఈ యాప్ లో తన వివరాలన్నీ పొందుపరచవలసి ఉంటుంది.దీనివల్ల నిజమైన పేదలకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వం ఉద్దేశం.ఈ యాప్ పరిశీలన నిన్న శనివారం మండల పరిధిలోని సిద్దోటం గ్రామంలో సర్వేగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి నవాబుపేట మండల ఎంఎ డీవో జయరాం నాయక్,ఎంపీఓ భద్రు నాయక్, హౌసింగ్ పిడి విద్యా భాస్కర్, సిద్దోటం పంచాయతీ సెక్రెటరీ మహేందర్ రెడ్డి,తిగలపల్లి పంచాయతీ సెక్రెటరీ నరేందర్,ఊరంచుతండా పంచాయతీ సెక్రసెక్రెటరీ కవిత,కాకర్లపహాడ్ పంచాయతీ సెక్రెటరీ శ్రీలత, కారకొండ పంచాయతీ సెక్రెటరీ రాజు,రుద్రారం పంచాయతీ సెక్రెటరీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం అమరచింత మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ముందు తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కార్మికుల జీతాలు, మెనూ బిల్లులు, గుడ్ల బిల్లులు ఇవ్వకపోవడంతో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాలు నత్త నడకన నడుస్తున్నావని ఆందోళన చెందారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలంటే సకాలంలో బిల్లులు చెల్లించి తగిన వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వంట ఏజెన్సీ కార్మికులకు నెలకు 18 వేల రూపాయలు ఇచ్చేటట్లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గోవిందమ్మ, మండల అధ్యక్షుడు రంగన్న, ఉపాధ్యక్షులు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి సంధ్య, కార్మికులు గోవిందమ్మ, నాగమణి, రాజమ్మ, లక్ష్మమ్మ, ఆశమ్మ, సుజాత పాల్గొన్నారు.

## సరస్వతి దేవి ఆలయ నిర్మాణానికి వితరణ

**బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురటీ రవితేజ**

మరికల్ మేజర్ న్యూస్: మరికల్ మండల కేంద్రంలో రాయచూర్ కి వెళ్లే రోడ్డు పక్కన నూతనంగా నిర్మిస్తున్న చదువుల తల్లి సరస్వతి దేవి ఆలయ నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురటి హరితేజ 51,000 రూపాయలు వితరణ చేయడం జరిగిండి. మరికల్ పట్టణ అభివృద్ధి కొరకు తన వంతు సహకారాలు ఎల్లప్పుడు ఉంటావని తెలిపారు.




# సైనికుల సహాయార్ధం సైనిక పతక దినోత్సవ నిధి ఏర్పాటు

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** సాయుధ దళాల పతాక దినోత్సవం దేశ సరిహద్దు రక్షణలో నిరంతరము ఎంతో బాధ్యతతో, త్యాగ నిరతితో, అంకిత భావముతో మహత్తర భూమిక నిర్వహించుచున్న సైనికుల సహాయార్ధం సైనిక పతాక దినోత్సవ నిధి ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శనివారం సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో సైనికులు,వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి కలెక్టర్ విరాళం అంద చేసి సాయుధ పతాక నిధి విరాళాల సేకరణ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ అధిక మొత్తంలో పతాక నిదికి విరాళం ను సేకరించిన జిల్లాను రాష్ట్ర హెూం శాఖ మంత్రి వర్యులు ద్వారా సాయుధ దళాల పతాక దినోత్సవం నాడు సత్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పతాక దినోత్సవ సందర్భమున గా సాయుధ దళాల పతాక నిదికి ఉదారంగా తోచిన సహాయం అందించి దేశ రక్షణలో జీవితమును అంకితము చేసిన సైనికులు వారి కుటుంబాలకు సహాయం చేయుటకు సహకరించగలరని కోరారు. వివిధ కళాశాలల నుండి ఎన్.సి.సి.క్యాడేట్ లు డిసెంబర్ 7 న హుండీ డబ్బాలతో మీ ముందు పతాకములు అమ్ము కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని, మీరు పతాకము స్వీకరించి, బదులుగా ఆర్థిక సహాయం హుండీ లో సమర్పించాలని ఆమె సూచించారు. ప్రతి స్టిక్కరు నామమాత్రపు విలువ రూ. 2/- లుగా కారు ఫ్లాగ్ రూ. 5/- లుగా నిర్ణయించినట్లు తెలిపారు.ఉదార దాతలు, వారి విరాళం డిమాండ్ డ్రాఫ్ట్,చెక్కు రూపంన శ్రీయుత డైరెక్టర్, సైనిక్ వెల్ఫేర్, తెలంగాణ, హైదరాబాద్ - 500032 పేరున చెల్లునట్లు ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, 'మహబూబ్ నగర్ కార్యాలయమునకు పంపగలరని కోరారు. ఈ పతాక దినోత్సవ సందర్భములో ఉదార సహాయము అందించిన వారికీ సెక్షన్ 80%+(5) (జఱ%), 1961 ఆదాయపు పన్ను చట్టం ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు లభించునని తెలిపారు. కలెక్టర్ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులు సిబ్బంది నుండి సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమములో "మాజీ సైనికులు వేణుగోపాల్ రెడ్డి,ఎస్.కె.వి.ప్రసాద్, రాములు,టి.రాజ వర్ధన్ రెడ్డి, వెంకట్ గౌడ్ ,ఎం.డి.సామ్యూల్ ,రహమత్ బేగ్,%చీజజ% అధికారులు, ఎన్.సి.సి.విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో క్షయ వ్యాధిని నిర్మూలించాలి

## - క్షయ వ్యాధి నిర్మూలనకు వందరోజుల కార్యాచరణ

## - సంచార వైద్య వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లాను క్షయ వ్యాధిగ్రస్తులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో వందరోజుల కార్యాచరణ పై శిక్షణ శిబిరం ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 2025 సంవత్సరం వరకు నాగర్ కర్నూల్ జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తుల లేని జిల్లాగా చేయాలన్న ఉద్దేశంతో డిసెంబర్ 9 నుండి మార్చి 17 వరకు 100 రోజులు ప్రతి గ్రామంలో ప్రత్యేక క్యాంపులో నిర్వహిస్తున్న నట్లు నిక్షయ్ శిబిర్ కార్యక్రమం లో తెలంగాణ నుండి ఎంపికైన తొమ్మిది జిల్లాలలో నాగర్ కర్నూల్ కూడా ఉందని , జిల్లాలోని ప్రజలు 60 సంవత్సరాలు దాటిన ప్రతి వ్యక్తి, మధుమేహ వ్యాధిగ్రస్తులు పొగ, ఆల్కహాల్ తాగే వ్యక్తులు, క్షయ వ్యాధి కలిగి ఉన్న కుటుంబాలు, గత ఐదు సంవత్సరాల నుండి క్షయ వ్యాధి చికిత్స తీసుకుంటున్న కుటుంబ సభ్యులను, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు, జిల్లాకు కేటాయించబడిన మూడు సంచార వైద్య వాహనాలలో క్షయ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు ఎక్స్ రే ,తెమడ పరీక్షలు చేయనున్నట్లు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 254431 మందిని పరీక్షించనున్నట్లు తెలియజేశారు. ఈరోజు ఏ గ్రామంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారో ముందుగానే తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కు కేటాయించబడిన సంచార వైద్య వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వోలు తారా సింగ్ వెంకట దాస్ భీమా నాయక్, టీవీ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజశేఖర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు పర్యవేక్షణ సిబ్బంది,%మీనూ% లు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జిల్లా కేంద్రంలో(పీజీ) కళాశాలను, గురుకులాలకు,బీసీ హాస్టల్స్ కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి. -ఎమ్మెల్యేకు పిడిఎస్ యు వినతి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి కి. పిడిఎస్ యు ఆధ్వర్యంలో వివిధ డిమాండ్ లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కేంద్రంలో( పీజీ) కళాశాలను ఏర్పాటు చేయాలని బీసీ హాస్టల్ సొంత బిల్డింగ్ స్థితిలవస్తలో ఉండడంతో ఆ బిల్డింగ్ లో నడిచే హాస్టల్స్ ను ప్రవేట్ బిల్డింగ్ లలో కొనసాగిస్తున్న పరిస్థితి ఉన్నది కాబట్టి పాత బిల్డింగ్ ని పడగొట్టి నూతనంగా హాస్టల్స్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించి , ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేసే రైస్ స్టాక్ ను మార్చాలని అలాగే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో విద్యార్థులకు సరైన టాయిలెట్స్ రూమ్స్ లేవు , బిల్డింగ్ పూర్తిగా రిపేరుకున్న పరిస్థితి ఉన్నది. వెంటనే రిపేర్ చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓల్డ్ బిల్డింగ్ ను కూల్చివేయాలని కోరారు. విద్యార్థుల సంఖ్య అనుగునంగా టాయిలెట్స్ రూమ్స్ నిర్మాణం చేపట్టి జిల్లా కేంద్రంలో ఉన్న గవర్నమెంట్ ప్రాక్టికల్ హై స్కూల్ కు సొంత భవనం ఏర్పాటు చేసి కోటకొండ బీసీ గురుకుల పాఠశాలకు బిల్డింగ్ మంజూరు చేయాలని దామరగిద్ద ఎస్ సి గురుకుల పాఠశాలకు బిల్డింగ్ మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యేగా ఈ ప్రాంత విద్యారంగా సమస్యల పరిష్కారంకై ప్రతి అంశాలను ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాలలో పరిష్కారం దిశగా మాట్లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ ,జిల్లా సహాయ కార్యదర్శి బి.వెంకటేష్ , జిల్లా నాయకులు పార్వతి , నాయకులు తిరుమలేష్ , అజయ్ ,బి.తిరుమలేష్ , హేమలత , అరుణ తోపాటు తదిదారులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల వారసులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలంటూ ఎంపి, ఎమ్మెల్యే లకు వినతి

## - యూనియన్ జిల్లా అధ్యక్షులురమేష్ కుమార్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా 20,555 మంది వీఆర్ఏల లో 16,758 మందిని జీవో నెంబర్ 81, 85 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పే స్కేల్ అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, 61 సంవత్సరాలు వయస్సు పైబడిన 3,797 మంది విఆర్ఎల వారసులకు ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వలేదని వారికి 16 నెలలుగా నెలకు కేవలం 10,600 వేతనం ఇస్తున్నారని ఆ సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్ అద్వర్యంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎంపీ డీకే అరుణ కి,నారాయణపేట నియోజక వర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి కి శనివారం రోజు వినతిపత్రం అందజేసారు. తమకు వెంటనే అర్హత బట్టి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు .తమ వారికి ఇప్పటికి 61 నుంచి 80 సంవత్సరాలు వయస్సు పైబడినప్పటికి తహశీల్దార్ కార్యాలయలలో తమ వారు బదులు మేము విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. వి ఆర్ ఏ వ్యవస్థలో రిటైర్మెంట్ లేదని అందువల్ల 61 సంవత్సరములు వయస్సు పైబడిన వారసులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు గత ప్రభుత్వం జాప్యం చేయడం కారణంగా మాకు చాలా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా పనిచేస్తున్న మాకు తగిన న్యాయం చేయాలన్నారు. వినతి పాత్ర అందజేసిన వారిలో విఆర్ఏ నాయకులు , బోయ నర్సిములు,అచలానందం ఆంజనేయులు, రాజు వెంకట్రాములు,కె నర్సిములు. నర్సమ్మ,లతో ఆటువివిధ మండలాలకు చెందిన వీఆర్ఏలు పాల్గొన్నారు.

## నవోదయ పాఠశాలను ధన్వాడలో ఏర్పాటు చేయాలి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** పాలమూరు పార్లమెంట్ పరి ధిలో మంజూరైన నవోదయ పాఠశాలను వెనుకబడిన మండలమైన ధన్వాడ మం డల కేంద్రంలో ఏర్పాటు చే యాలని పార్లమెంట్ సభ్యురాలు డీకే. అరుణమ్మ కి వినతి పత్రం ఇచ్చిన ధన్వాడ బిజెపి నాయకులు పి. రాంచంద్రయ్య, కుర్వ. మల్లయ్య, లంకాల. గోవర్ధన్ గౌడ్, జుట్ల సుదర్శన్ గౌడ్, చింతనపూ. నర్సిములు, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలన అందరి బాధ్యత



**కోస్గిమేజర్ న్యూస్:** బాల్య వివాహాల నిర్ములాన అందరి బాధ్యత అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సిములు అన్నారు.శుక్రవారం గుండుమాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలను రక్షిద్దాం, బాలికలను చదివిద్దాం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కులపై అవగాహన కల్పించారు. బాల్య వివాహ నిర్మూలన జిల్లాగా మార్చుటకు మనమంతా కృషిచేయాలన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, భవిష్యత్తులో గొప్ప స్థాయిలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సభ్యుడు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,మధుసూదన్,సాయప్ప, స్రవంతి, అంభిభాయి, బాలకిష్టయ్య, లక్ష్మినారాయణ, వెంకటేష్, రాజు ,మనోహర్, కవిత, రజిత,సీఆర్పీ దస్తయ్య, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పీజీకళాశాలను ఏర్పాటు చేసి బీసీ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలి

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో పీజీ కళాశాలను ఏర్పాటు చేసి బిసి హాస్టల్స్ లకు సొంత భవనాలను నిర్మించి . ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలనీ పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడుఎస్.సాయికుమార్ అన్నారు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి కి. పిడిఎస్ యు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో చదువుతున్న విద్యార్థులు పైచదువుల కోసం దూరా ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నది. నారాయణపేట జిల్లాలో ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసి పైచదల కోసం పాలమూరు హైదరాబాదు లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని .బీద మధ్యతరగతి విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ పై చదువులకు వెళ్లలేక మధ్యలోనే చదువు ఆపేస్తున్న పరిస్థితి ఉంది కావున ప్రభుత్వం తక్షణమే ఈ వెనుకబడిన ప్రాంతంలో కలశాలను ఏర్పాటు చేయాలన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

- మిర్జాపూర్‌లో చీఫ్ మినిస్టర్ కప్ పోటీలు




**కోస్గి మేజర్ న్యూస్:** క్రీడలతో మానసిక ఉల్లాసం కలు గుతుందని ప్రధానోపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం కోస్గి మండలం మిర్జాపూర్ గ్రామంలో చీఫ్ మినిస్టర్ కప్ పోటీలను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం కొంత సమయాన్ని ఇష్టమైన క్రీడలకు కేటాయించడం వల్ల మానసిక ఆనందం పొందవచ్చని అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకొని పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల వరకు సిఎం కప్ పోటీలలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాల వ్యాయ మ ఉపాధ్యాయుడు రాజు విద్యార్థులతో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు సిద్రాములు, త్రిగుణ, మల్లేశం, సంతోష్, భీమయ్య, మల్లయ్య అహమద్ పాషా పాల్గొన్నారు.

## పాత తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** హైదరాబాదులో పాత తెలంగాణ విగ్రహాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ గౌరవనీ నిలబెట్టుకోవాలని వనపర్తి జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు గట్టు యాదవ్ తెలిపారు శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం కాకుండా రూపరేకల్ మార్చి ఆవిష్కరించడం సరైన పద్ధతి కాదని అన్నారు తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలంటే 9వ తేదీనపాత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి అని తెలిపారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన ఉద్యోగాల ను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని గొప్పలు చెప్పుకుంటున్నానని ఈ సందర్భంగా గుర్తు చేశారు కార్యక్రమంలో నాయకులు తిరుపతి యాదవ్ చంద్రశేఖర్ మన్యం నాయక్ గాజుల శ్రీనివాసులు తదితరులున్నారు.

## నేడు విగ్రహాల ఆవిష్కరణలు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర మహనీయులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ బాబు జగజీవన్ రావ్ జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడును అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొంకి వెంకటేష్ ఎద్దుల గోపాల్ కొమెరె వెంకటేష్ ఎద్దుల గోపాల్ కర్రెల భాస్కర్ లు తెలిపారు ఈ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి శాసన మండల సభ్యులు గోరేటి వెంకన్న మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి నాగం జనార్దన్ రెడ్డి మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రొఫెసర్ ఖాసిం హాజరవుతున్నట్టు తెలిపారు కావున అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కోరారు.

## సీఎం కప్ పోటీలు ప్రారంభం



ధన్వాడ మేజర్ న్యూస్ : గ్రామ స్థాయి సిఎం కప్ ఆటల పోటీలు ధన్వాడ మండల కేంద్రం నందు ప్రారంభించడం జరిగినది. ఇట్టి కార్యక్రమం లో ఎంఈఓ గాయత్రి దేవి, జడ్పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ నర్సింహా చారి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు మంది పల్లి,కంసాణపల్లి పంచాయితీ కార్య దర్శులు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు అనంతసేనా చారి, శ్రీనివాస్ నాయక్, నీరటి రాఘవేందర్ నాయుడు, సలీం మరియు ధన్వాడ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా బైరంకొండ గ్రామంలో ఉన్న పురాతన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన మహొత్సవాలు ఘనంగా జరిగాయి. మహొత్సవాలను పురస్కరించుకొని భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహొత్సవాలకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డికి డప్పు వాయిద్యాలతో నిర్వాహకులు స్వాగతం పలికారు. దేవాలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ, బొడ్రాయి పండుగలను వైభవంగా నిర్వహించారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, గోపాల్, కృష్ణ, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేనేత,జౌళి శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా చేనేత కార్మికుల తో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కలిగించారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తర్వాత చేనేత రంగం లో జీవనోపాధి పొందుతున్న చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. వస్త్రాల తయారీ లో వస్తున్న ఆధునాతన సాంకేతిక మార్పుల కారణంగా చేనేత రంగం లో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికి, నూతన డిజైన్ లు, వైవిధ్యత తో వస్త్రాల తయారీ తో ముందుకు పోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్న కు చేయూత ద్వారా చేనేత కార్మికుడు పొదుపు చేసుకున్న డబ్బుకు రెండింతలు ప్రభుత్వం వాటాగా వారి అకౌంట్లలో జమ చేస్తుందని అన్నారు. నేతన్న బీమా ద్వారా చనిపోయిన కార్మికుని కుటుంబ సభ్యులకు 5 లక్షల బీమా చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నేతన్నకు చేయూత ద్వారా 2 కోట్ల 15 లక్షల 59 వేల రూ. లు చెక్కును అంద చేశారు.తొలుత సమావేశం కు హాజరైన చేనేత కార్మికులు ప్రభుత్వ పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధి జరిగింది వివరించారు. సమావేశం లో చేనేత కార్మికుల ను అదనపు కలెక్టర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశం లో చేనేత,జౌళి శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగ లత,సహాయ సంచాలకులు బాబు,బిక్షప్ప, అభివృద్ధి అధికారి రాజేష్ బాబు,సహాయ అభివృద్ధి అధికారులు లావణ్య,విజయ్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

## డిసెంబర్ 10న చలో వైద్య కమిషనరేట్

**నారాయణపేట మేజర్ న్యూస్:** రెండు సంవత్సరములుగా పెండింగ్ లో ఉన్న ఆశా కార్యకర్తల లెప్రసి, పల్స్ పోలియో బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కనీస వేతనం 18000 రూపాయలు డిసెంబర్ 9న జరిగే అసెంబ్లీ సమావేశంలోనే అమలు చేయాలని కోరుతూ డిసెంబర్ 10న చలో హైదరాబాద్ వెళుతున్నట్లు ఆశా యూనియన్ కోటకొండ పి హెచ్ సి నాయకులు కోటకొండ పిహెచ్సి వైద్యాధికారి ప్రతిభ గారికి శనివారం రోజు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆశ యూనియన్ నాయకులు అంజమ్మ వెంకటేశ్వరి ఉన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం తెల్లవారుజామున తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని తెల్లవారుజామున దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దిగ్విజయంగా అమలు చేస్తూ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు సాగాలని స్వామివారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు, ఎమ్మెల్యే వెంట ఆయన సోదరుడు వెంకట్ రెడ్డి, అదేవిధంగా వెంకటేశ్వరరావు, డాక్టర్ హరికాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వరలక్ష్మమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన చిన్నారెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం పట్టణ కేంద్రం లో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏం రాజేంద్ర ప్రసాద్ యాదవ్ నానమ్మ మార్క వరలక్ష్మిమ్మ 102 సం వత్సరాల వృద్ధురాలు అనా రోగ్యంతో శనివారం ఉదయం తుది శ్వాసని వదల డం జరిగింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చుటకై ఎమ్మెల్యేకు వినతి




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** వాల్మీకి(బోయ ) కులస్థులకు ఎటువంటి కులావృత్తి లేక అనేక కుటుంబాలు వెట్టిచాకిరీ చేసుకుంటూ జీవనము కొనసాగిస్తున్నమని చదువులలో కూడా చాలా వెనకబడి పోయినమని కులస్థులు ఆర్థికంగా ఎదగాలేనందున ఉన్నత చదువులు కూడా చదవక అనేక మంది లేబర్లుగా, వెట్టి చాకిరీ పనులు చేస్తున్నారంటు ఆధునిక యుగంలో కూడా వాల్మీకి కులస్థులు దూర్భరమైన జీవితమును మని ప్రభుత్వ మరియు ఇతర రంగాలలో మరియు ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందుటకు గాను వాల్మీకి కులస్థులకు ఎస్ టి. జాబితాలో చేర్చుటకు అసెంబ్లీ నందు తమరు ప్రస్థావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లలని శనివారం వాల్మీకి కుల సంఘాల నాయకులు ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి వినతిపత్రం అందించారు.

## పత్రీజీ చైతన్య జ్యోతి రథయాత్రకు స్వాగతం

**దన్వాడ మేజర్ న్యూస్ :** ఆనాపానా సతి పద్ధతి ద్వారా సులభంగ ధ్యానం చేసి అందరు శ్వాస మీద ధ్యాస చేయాలని ప్రతిజి ఏర్పాటు చేసిన ధ్యాన జగాథ్ కార్యక్రమములో బాగంగా చైతన్య జ్యోతి రథ యాత్రకు ధన్వాడ పిరమిడ్ మాస్టర్లు ఘనంగా స్వాగతం తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్లు హరి నాథ్, కించే శైలజ, రేఖ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, నీలి బలరాజ్, సంద రాజశేఖర్, అనురాధ, భాగ్య, గౌరమ్మ, హేమ బిందు, లక్మి తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోడౌన్ పరిశీలన

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రతి నెల ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు అధికారులతో కలిసి ఈవీఎంలను భద్రపరచిన గోడౌన్ పరిశీలించిన జిల్లా కలెక్టర్. శనివారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమీపంలో గల ఈవియం గోదాంలో ఉన్న ఇ వి ఏం ల స్ట్రాంగ్ రూమ్ దగ్గర పూర్తి భద్రత, పోలీస్ బందోబస్తు వీటన్నింటిని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పరిశీలించారు. చుట్టూ పరిసరాలను పరిశీలించి అక్కడున్న సిబ్బంది కి తగు సూచనలు చేశారు. త్రాగు నీరు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలనీ సిబ్బంది కి ఆదేశించారు. రిజిస్టర్ లను తనిఖీ చేసి రిజిస్టర్ లో సంతకాలు చేశారు. కలెక్టర్ వెంట డిప్యూటీ డిఈ అరుణ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవికుమార్, ఎలక్షన్ డి టీ రఘు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రీనివాసులు, హుస్సేన్, బాలకృష్ణ ,వెంకటయ్య, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి హెూంగార్డ్ల పాలాభిషేకం



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** హెూం గార్డ్స్ 62 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో విధులు నిర్వర్తిస్తున్న హెూంగార్డ్స్ కు గౌరవ వేతనం హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతగా శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెూంగార్డ్ జీతాలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని హెూంగార్డ్స్ చాలా సంతోషాలను వ్యక్తం చేస్తూ వారి వారి కార్యాలయాలలో పాలాభిషేకాలు చేశారు. హెూంగార్డ్స్ పట్ల ఆత్మీయతను చాటుతూ, రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సంఘం నాయకులు పేర్కొన్నారు. హెూంగార్డుల దినభత్యం రూ. 921 నుండి రూ. 1000కి పెంపు. వీక్లీ పరేడ్ అలవెన్స్ నెలకు రూ. 100 నుండి రూ. 200కి పెంపు. విధుల నిర్వహణలో సహజమరణం పొందినా లేదా ప్రమాదవశాత్తు మరణం కలిగిన హెూం గార్డ్స్ కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయడం. ఇవేకాకుండా, ఆరోగ్యశ్రీ ఆరోగ్య సేవలు ను హెూం గార్డ్స్ కు వర్తింపచేసే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది.ఇవన్ని కూడ జనవరి నెల 2025 నుండి అమలు లోనికి వస్తాయి. హెూంగార్డ్స్ సంగం నాయకులు పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వివాహ వార్షికోత్సవం వేడుక



**నర్వ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మక్తల్ మాజీ తొలి శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి,సూచరితా రాంమోహన్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ పురస్కరించుకొని నర్వ మండల కేంద్రంలో అన్ని గ్రామాల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకో వాలని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుని కోరుకుంటున్నామని బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఉపసర్పంచ్ రాజా రెడ్డి, యాంకి పి ఎ సి ఎస్ డైరెక్టర్ లింగన్న, లక్కడిదొడ్డి సర్పంచ్ శివుడు, దండు అజయ్, శ్రీకాంత్ రెడ్డి, బొజ్జన్న , కావలి కృష్ణ , పోలీస్ ధర్మారెడ్డి, కల్వాల్ గోపి, చిన్న అయ్యన్న, అజయ్,శ్రీనివాసులు, టిఆర్ఎస్ యువ నాయకులు శివకుమార్ యాంకి, జె రాము, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి కృతజ్ఞతలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా ఆధాక్షుని గా ఎన్నుకు నందుకు ఎమ్మెల్యే కు వై వెంకట్రాంరెడ్డి కృతజ ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమం లో ప్రెసిడెంట్ వై వెంకట్రాంరెడ్డి, ఉపాధక్షులు వంశీ, నాతికేత్ రెడ్డి, కార్యదర్శి యంకి వెంకట్ రెడ్డి, నియోజకవర్గ బదులు జీ ఆర్ రెడ్డి, సలహాదారులు సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయం మంజూరులో ఎంపీ డీకే అరుణ కృషి మరువలేనిది

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** నవోదయ విద్యాలయం మంజూరులో యంపీ డీకే అరుణ కృషి మరువలేనిదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మికాం త్ రెడ్డి అన్నారు.మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజక వర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని గత 30 సంవత్సరాల నుండి ఏ నాయకునికి సాధ్యం కానీ పనిని చేసి చూపించిన వ్యక్తి డీకే అరుణ అని మహబూబ్‌నగర్ కి మంజూరైన నవోదయ విద్యాలయమే అందుకు నిదర్శనం.అని డీకే అరుణ అంటేనే సామాన్య ప్రజలకు ధైర్యాన్ని ఇచ్చే వ్యక్తి అని , ప్రతిపక్ష నాయకులకు వెన్నులో వణుకుపుట్టిస్తూ, అభివృద్ధిపథంలో ముందుకు వెళ్తున్న అరుణను చూసి తెలంగాణ ప్రజానీకం పులకించి పోతుంది అని 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదివే బాలబాలికలకు అత్యున్నతమైన, నాణ్యమైన చదువును అందించే నవోదయ విద్యాలయం మన పాలమూరుకు రావడం మనందరి అదృష్టంగా భావిస్తూ, నారాయణ పేట జిల్లాకి ఎన్నోసంవత్సరాలుగా ఎదురు చూస్తున్న సైనిక్ స్కూల్ కూడా త్వరలో తీసుకొస్తానని తెలియజేసిన డీకే అరుణకు జేజేలు పలుకుదాం అని బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి అన్నారు.

## ఆశాలకు కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి




మక్తల్ మేజర్ న్యూస్ : గత రెండు సంవత్సరములుగా పెండింగ్ లో ఉన్నా లెప్రసీ,పల్స్ పోలియో డబ్బులు వెంటనే చెల్లించాలని కోరుతూ...డిసెంబర్ 10న చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రామ్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పారీతోషికం పేరుతో ఆశాలను వెట్టిచాకిరికి గురి చేస్తున్నారని అన్నారు. ఆశాలకు కనీస వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 18 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పుంజనూరు ఆంజనేయులు, గోవింద్ రాజ్ లు పాల్గొన్నారు.

## సన్ సైన్ స్కూల్‌లో షి టీమ్ అవగాహన సదస్సు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం రోజు ఉదయం నారాయణపేట పట్టణంలోని సన్ సైన్ స్కూల్ నందు పోలీసు షీ టీం వారు విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ తోటి విద్యార్థులతో ఏ విధంగా ప్రవర్తించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీస్ వారు బాలరాజు గారు, పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాధన మేడం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలంగాణ యువజన కాంగ్రెస్ ఎన్నికల లో మహ బూబ్ నగర్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంకు చెందిన మొహమ్మద్ అవేజ్ అహ్మద్ ను నిన్న శనివారం డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి(బంగ్లారవి) శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు.

## ఉత్సాహంగా సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

**మాగనూరు మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రామస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఎంపీడీవో శనివారం ప్రారంభించారు. ఎంపీడీవో మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులు మానసికంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండడానికి తోడ్పడతాయని అలాగే ఉద్యోగాలలో రెండు శాతం క్రీడాకోట ఉంటుందని అలాంటి అవకాశాలను క్రీడాకారులు వినియోగించుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర చారి , పిడి రాకేష్ శర్మ ,ఉపాధ్యాయ బృందం గ్రామ క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మక్తల్ నియోజకవర్గంలో జోరుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం



**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు జోరుగా కొనసాగుతున్నాయని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొలిట్ బ్యూరో సభ్యులు షాద్ నగర్ మాజీ శాసనసభ్యులు బక్కని నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కేంద్ర కార్యాలయం అమరావతి నుండి ఆంధ్ర, తెలంగాణ అండమాన్ నికోబార్ అక్టోబర్ 26 తేదీ నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 71400 సభ్యత్వం పూర్తయిందని తెలిపారు. గతంలో సభ్యత్వం చేసిన వారికి ప్రమాదవశాత్తు మరణించిన వారికి 2 లక్షల రూపాయల చొప్పున 10 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడక్ కమిటీ సభ్యులు రాములు యాదవ్, మధుసూదన్ రెడ్డి, మొగులప్ప, నాయకులు అంజనేయులు, అక్షయ్ కుమార్ రెడ్డి, షేక్ బాషా, దాసర్ దొడ్డి వడ్వాట్ ఆశప్ప, ఎల్లప్ప, వెంకటేష్, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని ఎమ్మెల్యేకు వినతి



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కి వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సి.మల్లేష్, పార్టీ నాయకులు కనుకప్ప, మల్లప్ప, రాజు, వెంకటయ్య, యదప్ప, మౌలాలి, సూరి,రవి,దస్తప్ప ఆశప్ప,కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై టాస్క్ ఫోర్స్, మక్తల్ పోలీసుల దాడులు : ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకులపల్లి గ్రామ శివారులోని పంట పొలాల్లో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టుకొని పేకాట ఆడుతుండగా పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్, మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించి 8 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 19,000/- రూపాయలు, 10 బైక్ లు, 04 సెల్ ఫోన్లు , పేక ముక్కలు స్వాధీనం చేసుకుని 8 మంది వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

# గుండెపోటుతో గిరిజన విద్యార్థి మృతి...

**- బలిజపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ క్రీడలు ఆడుతుండగా కుప్పకూలిన విద్యార్థి...**

**- విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని వనపర్తి రాజీవ్ చౌక్ లో రెండు గంటల పాటు రాస్తారోకో...**

**- మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటాం..**







**పెద్దమందడి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం బలిజపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ గేమ్స్ లో భాగంగా వాలీబాల్ క్రీడలు ఆడుతుండగా పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి మూడవత్ సాయి పునీత్ అనే గిరిజన విద్యార్థి గుండెపోటుకు గురై మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పాఠశాలలో శనివారం మధ్యాహ్నం నుండి సీఎం కప్ క్రీడల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడలు ఆడుతున్నారు అందులో భాగంగా పామిరెడ్డిపల్లి ముందర తండాకు చెందిన సాయి పునీత్ బలిజపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. స్నేహితులతో కలిసి వాలీబాల్ ఆడుతుండగా ఒక్క సారిగా విద్యార్థి కింద పడిపోయాడు వెంటనే పాఠశాల సిబ్బంది వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.. మృతి చెందిన గిరిజన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా గిరిజన సంఘం మరియు బీ ఆర్ ఎస్ పార్టీ .బీ ఆర్ ఎస్ విద్యార్థి. యువజన విభాగం ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ లో రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుకు అడ్డంగా బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు కలెక్టర్ వచ్చి తమకు హామీ ఇవ్వాలని కలెక్టర్ హామీ ఇస్తేనే రాస్తారోకో విరమిస్తామని ఆందోళన చేస్తున్న వారు చెప్పడంతో దాదాపు రెండు గంటల పాటు ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. పోలీసులు పట్టణంలోని వివిధ దారుల గుండా ట్రాఫిక్ ను మళ్ళించడంతో ట్రాఫిక్ సమస్య తీరింది విద్యార్థి కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం తో పాటు 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు..

***మృతి చెందిన గిరిజన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం : ఎమ్మెల్యే***

స్కూల్ గేమ్స్ ఆడుతూ గుండెపోటుతో మృతి చెందిన గిరిజన విద్యార్థి సాయి పునీత్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం వనపర్తి ఏరియా ఆసుపత్రిలో సాయి పునీత్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు సంఘటనకు గల కారణాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని తన సొంతంగా కూడా విద్యార్థి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన -అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**గోపాలపేట మేజర్ న్యూస్ :** వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి మండలంలో శనివారం సాయంత్రం సుడిగాలి పర్యటన చేశారు మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి లో నూతనంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన జింకలబీడు తాండ లో నూతనంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన అదేవిధంగా మండల కేంద్రంలోని బీసీ కాలనీలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన మండల కేంద్రంలోని హనుమాన్ల గడ్డ కాలనీలో ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు 6 గ్యారంటీల పథకాలు అమలు చేసిందని వివరించారు ఎమ్మెల్యే వెంట జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ ఎంపీడీవో శంకర్ నాయక్ టౌన్ అధ్యక్షుడు శివన్న మేస్త్రిబాలయ్య వెంకటయ్య తదితరులున్నారు

# అంగన్వాడీల బలోపేతంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- జిల్లా పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు మెటీరియల్ పంపిణీ - ఎంఎల్ఏ తూడీ మేఘా రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి పెద్దపీట వేసిందని ఈ క్రమంలో వనపర్తి జిల్లా పరిధిలోని 364 అంగన్వాడి కేంద్రాలకు పాఠ్యపుస్తకాలు, టేబుల్స్, విద్యార్థులకు పాఠశాల దుస్తులు ఇలాంటి సమస్య లేకుండా ముందస్తుగానే అందజేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు వనపర్తి మండలం కందిరీగ తండాలో శనివారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అంగన్వాడి మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు, దుస్తువులు పాఠ్యపుస్తకాలు కేంద్రానికి టేబుల్స్ను అందజేశారు ఎంఎల్ఏమాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తం గా అంగన్వాడీలను బలోపేతం చేస్తున్నామని గ్రామీణ స్థాయిలోనే జాతీయస్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, ఈ కార్యచరణ ఫలితమే ప్రతి మండలంలో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులని ఎమ్మెల్యే తెలిపారు కార్యక్రమంలో ఇన్చార్జి సిడిపిఓ హజీరా, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ నాగరాజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** సియంకప్ క్రీడలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శనివారం మహబూబ్‌నగర్ మండలంలోని కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సియం కప్ గ్రామీణ క్రీడాకారులకు ఒక గొప్ప వరమని, ఈ అవకాశం అని ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, ఎంఇఓ కృష్ణయ్య, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరమ్మ నాయకులు ధర్మాపూర్ నర్సింహారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయులు, గోపాల్, రవి పాల్గొన్నారు.

## వేక్ అప్‌లో 4 లక్షల 60 వేలు డబ్బులు పోయాయని బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏదుల గ్రామానికి చెందిన రంజిత్ కుమార్ అనే యువకుడు వేక్‌అప్‌లో 4 లక్షల 60 వేల రూపాయలు వేసి మోసపోయానని శనివారం గోపాల్పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన కోడిగంటి రంజిత్ కుమార్ గ్రామంలో రేషన్ డీలర్ పని చేస్తూ జీవితం కొనసాగిస్తుండేవాడని అయితే ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో స్నేహితుల ద్వారా వేక్ అప్ లో డబ్బులు జమ చేస్తే రెట్టింపు డబ్బులు వస్తాయని తెలుపగా నాలుగు లక్షల అరవై వేల రూపాయలు వేక్ అప్ లో ఇన్వెస్ట్మెంట్ చేశానని మొదటగా కొంత డబ్బులు తిరిగి వచ్చాయని తదుపరి కొన్ని రోజులకు వీక్ ఆఫ్ పనిచేయడం లేదని దీంతో మోసపోయానని తెలుసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

## 2024 వ సంవత్సర క్రీడోత్సవాలు ప్రారంభం




**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం కన్మనూర్ గ్రామంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర సీఎం కప్ 2024 సంవత్సర గ్రామీణ క్రీడోత్సవాలలో భాగంగ జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ లో గ్రామీణ స్థాయి సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ఎంపీడీవో కొండన్న మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా చాలా అవసరమని తెలిపారు ప్రతి విద్యార్థి తన మానసిక స్థితిని తగ్గించడంలో క్రీడలు చాలా ఉత్తేజపరంగామైన ఆటలతో విద్యార్థితో నైపుణ్యాలను వెలిగి తీసే విధంగా క్రీడలకు సమయం కేటాయించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాల నారాయణ. మండల విద్యాశాఖ అధికారి మనోరంజని. వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్. వెంకటేష్. జ్యోతి. శ్రీకాంత్. పాఠశాల ఉపాధ్యాయులు సెక్రెటరీ రమేష్ కుమార్. గ్రామ ప్రజలు. యువకులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండలో ఫారెస్ట్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నారాయణపేట మేజర్ న్యూస్:** మండలం కోటకొండ గ్రామంలో 30 .95 లక్షలతో నిర్మించిన ఫారెస్ట్ నూతన భవనాన్ని శనివారం రోజు నారాయణపేట శాసనసభ్యు లు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారుల తో నూతన భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కోటకొండ గ్రామ పార్టీ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజు ప్రభంజనరావు లక్ష్మారెడ్డి కాంగ్రెస్ యువజన నాయకులు బొల్లు రాము. కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా జిల్లా నాయకులు కే నవీన్ నాగరాజ్. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నాకు మినిస్టర్ వద్దు ఎమ్మెల్యేనే ముద్దు ..! అంటున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

- జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తా... - వచ్చే ఎలక్షన్లోపు ప్రతి తండాకు బీటీ రోడ్డు...?
- మిడ్జిల్ మండలంలో రోడ్ల శంకుస్థాపనలో బిజీ బిజీ గా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి...
- తమది రైతుల క్షేమం కోరే ప్రభుత్వమని స్పష్టం...






**మిడ్జిల్ మేజర్ న్యూస్:** మిడ్జిల్ మండల కేంద్రంలో రోడ్ల శంకుస్థాపనలో ముక్య అతిథి గా పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పలు కార్యక్రమాల్లో మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలోపు జడ్చర్ల నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి ప్రతి తాండాకు భేటీ రోడ్డు వేయించే బాధ్యత తనదని, అందుకు 300 కోట్ల రూపాయలతో త్వరలోనే టెండర్లు పిలిపిస్తానని స్పష్టం చేశారు. శనివారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014 నుండి 2023 వరకు 175 కోట్లు జడ్చర్ల నియోజకవర్గానికి కేటాయిస్తే అందులో 90 కోట్లు టెండరింగ్ వరకు కూడా పోలేదని అన్నారు. కేవలం తాను ఒక ఏడాదిలోనే ఈరోజు వరకు 153 కోట్లు జడ్చర్ల నియోజకవర్గం తీసుకొని రావడం జరిగిందని, మునుముందు ఇంకా నిధులు తీసుకొస్తానని అన్నారు. మిడ్జిల్ మండలానికి డిగ్రీ కాలేజ్ మంజూరు అయిందని, విద్యకు వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని స్పష్టం చేశారు. మిడ్జిల్ మండలంలో రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, బీటీ రోడ్లు ఆయా గ్రామాలకు ఆయా తాండలకు అనుసంధానం చేస్తూ నిర్మించబోతున్నామని తెలిపారు. మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లిలో 13.35 లక్షలతో వేస్తున్న సీసీ పనులకు నేడు శంకుస్థాపన చేశారు.అలాగే బైరంపల్లి లో 8.90. లక్షలతో వేస్తున్న సీసీ పనులకు శంకుస్థాపన చేశారు. మిడ్జిల్ మండలంలోని దోనూర్ 17.8 లక్షలతో వేస్తున్న సీసీ పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే చిల్వేర్ లో 12 లక్షలతో నిర్మిస్తున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మిడ్జిల్ మండలంలోని వాడియాల లో 17.8 లక్షలతో వేస్తున్న సీసీ పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే మసిగుండ్లపల్లి లో 17.8 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వచ్చే ఎలక్షన్ లోపు ప్రతి తండాకు బీటీ రోడ్డు పూర్తి చేస్తానని పేర్కొన్నారు.రోడ్లను నాణ్యతగా కాంట్రాక్టర్ తో వేయిస్తున్నానని, రోడ్లు వేయించడం తన బాధ్యత కాపాడుకోవడం గ్రామస్తుల బాధ్యత అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి ఆల్వాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆల్వాల్ రెడ్డి,మాజీ జడ్పిటిసి గౌస్ రాబ్బని ,మహమ్మద్ గౌస్ ,సీనియర్ నాయకులు వెంకటయ్య ,మల్లికార్జున్ రెడ్డి ,వెంకటయ్య ,డిష్ బాల రెడ్డి ,ఏ యస్ జహంగీర్ ,సంపత్ కుమార్ ,కోట్ల పర్వతాలు ,జహీర్ ,శివ ,కృష్ణ డైరెక్టర్లు సత్యం ,బంగారు ,శంకర్ నాయక్ ,శ్రీనివాస్ నాయక్ , సత్యనారాయణ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు

# జిల్లాలో క్షయ వ్యాధిని పూర్తిగా రూపుమాపుదాం

- వందరోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం..
- ఆశ వర్కర్లు. ఏఎన్ఎంలు మనసుపెట్టి పనిచేస్తే క్షయవాదిని పూర్తిగా అరికట్టవచ్చు...
- అంబులెన్స్ మొబైల్ ఎక్సరే మిషన్‌ను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** 2025 మార్చి, 24 నాటికి క్షయ వ్యాధిని దేశం నుండి పారద్రోలడనికి భారత ఆరోగ్య శాఖ చేపట్టిన 100 రోజుల కార్యక్రమం శనివారం ఐ .డి ఓ.సి. సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ స్థానిక శాసన సభ్యులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అంబులెన్స్ తో పాటు మొబైల్ ఎక్సరే మిషన్, తెమడ పరీక్షలు చేసే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలక్టర్ మాట్లాడుతూ దేశంలోని 700 పైచిలుకు జిల్లాలు ఉండగా అందులో కేంద్ర ఆరోగ్య శాఖ 200 జిల్లాలను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాలుగా గుర్తించిందని, అందులో వనపర్తి జిల్లాలో పరీక్షలు లక్ష్యం మేరకు చేయనందువల్ల భారత వైద్య ఆరోగ్య శాఖ వనపర్తి జిల్లాను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాగా గుర్తించిందన్నారు. నిక్షయ్ కార్యక్రమంలో భాగంగా 2025 మార్చి, 24 నాటికి దేశంలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా పారద్రోలడనికి వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని , ఈ కార్యక్రమం డిసెంబర్ 7 నుండి ప్రారంభం అయినట్లు తెలియజేశారు. ఆశా వర్కర్లు , ఏ.ఎన్.యం లు మనసు పెట్టి పనిచేస్తే జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చవచ్చు అన్నారు. ఈరోజు నుండి జిల్లాలో ఉన్న ప్రతి ఒక క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్యం చేయాల్సి ఉంటుందన్నారు. ఆశా, ఏ ఎన్.యం లు ఇంటింటికి తిరిగి కుటుంబంలో ఎవరికైనా 2 వారాలకు పైగా తెమడతో కూడిన దగ్గు రావడం, జ్వరం, నీరసం, అకస్మాత్తుగా బరువు తగ్గడం, పొగ త్రాగే వారిని, తరచూ మద్యపానం చేసేవారిని గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ వైద్య పరీక్షల కొరకు జిల్లాలో ఒక మొబైల్ ఎక్సరే మిషన్ కొనుగోలు చేసి ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే మరో కొత్త ఎక్సరే మిషన్ రాబోతున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధి పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే వైద్యం ప్రారంభించాలని సూచించారు. వనపర్తి జిల్లాలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు వైద్య సిబ్బంది మనుసు పెట్టి కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో జిల్లా వైద్య సిబ్బంది చాలా బాగా పనిచేశారని, అదే స్పూర్తి తో మనుసు పెట్టి జిల్లాలో క్షయ వ్యాధి పూర్తిగా లేకుండా చేయాలని సూచించారు. వైద్య సిబ్బందికి అవసరమైన నిధులు, సహాయ సహకారాలు చేసే బాధ్యత తాను తీసుకుంటాననీ జిల్లా ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచే బాధ్యతను వైద్య సిబ్బంది తీసుకోవాలని అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వెంటనే వైద్యం ప్రారంభించాలని వారు త్వరగా బాగు కావడానికి పౌష్టికాహారం అవసరం ఉంటుందని అందుకు ప్రతి నెల కేంద్ర ప్రభుత్వం ద్వారా 1000 రూపాయలు ఇస్తుందని, తనవంతుగా ఒక్కొక్కరికి నెలకు 3 కి బియ్యం, 30 గుడ్లు, ఒక కిలో మంచి నూనె, ఒక కిలో పప్పు (6)నెలల పాటు అందిస్తానని హామి ఇచ్చారు. జిల్లా కు మెడికల్ స్టోర్ సైతం వచ్చిందని, రూ. 20 లక్షల వ్యయంతో మరో మొబైల్ ఎక్సరే మిషన్ రాబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్ , క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, కౌన్సిలర్ నక్క రాములు, సూపర్వైజర్లు, ఏ . ఎన్.యం లు ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం

### - నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** గ్రామ స్వరాజ్యం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మహబూబ్ నగర్ మండలం లోని ఓబులాయిపల్లి తాండా లో నూతన పంచాయతీ భవనానికి ఆయన భూమి పూజ చేసి అనంతరం మాట్లాడుతూ అందరూ ఆత్మగౌరవంగా బ్రతకాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీ భవనాలు నిర్మించడం లో విఫలమైందని విమర్శించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రహించిన ప్రజా ప్రభుత్వం ప్రతి గ్రామంలో పంచాయతీ భవనాలు నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు . ఈ కార్యక్రమంలో మల్లు నర్సింహ్మారెడ్డి , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, రాంచంద్రయ్య, ధర్మపూర్ నర్సింహారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మల్లు అనిల్ రెడ్డి, వి రఘునాయక్, కే చందర్ నాయక్, వి రవీందర్ నాయక్, ఆర్ లక్ష్మణ్ నాయక్ , వీ గోపాల్ నాయక్, గోపాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. అనంతరం మణికొండ అంగన్వాడీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ ఆంజనేయులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై .విద్యాసాగర్ గౌడ్, నారాయణపేట ఓబీసీ సెల్ అధ్యక్షులు యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యపాల్ రెడ్డి, రవి నాయక్ , యాదవ్ కుమార్, పి .శేఖర్, మహేందర్ నాయక్, విఠల్ నాయక్ ,విక్రమ్ గౌడ్, రామస్వామి, గౌస్ , అఖిల్, మనోజ్, సురేందర్ రెడ్డి, కత్తి శేఖర్, రఫిక్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల మండలంలో భూ ప్రకంపనలు

### - రిక్టర్ స్కేల్ పై తీవ్రత 3.0గా నమోదు






**చిన్నచింతకుంట, మేజర్న్యూస్:** తెలంగాణలో ఇవాళ మరోసారి భూ ప్రకంపనాలు సంబవించాయి. శనివారం మధ్యాహ్నం 12:15 నిమిషాలకు మహబూబ్ గర్ జిల్లా కౌకుంట్ల మండల పరిధిలోని, దాసర్ పల్లి గ్రామంలో పలుచోట్ల భూప్రకంపనాలు సంభవించాయి. భూమి లోపల సుమారు 10 కిలోమీటర్ల లోతుగా భూకం పనాలు వచ్చినట్లుగా నేషనల్ ఫర్ సిస్మాలజీ అధికారులు వెల్లడించారు. ఈ హఠాత్పరిణామంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. రిక్టర్ స్కేల్ పై భూకంపా తీవ్రత 3.0 గా నమోదయింది. కాగా సరిగ్గా 3, రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భూకం కంపనాలు సంబ వించాయి

## పశుసంపద పరిరక్షణకు పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు రావాలి

### - నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పశుసంపద పరిరక్షణకు పటిష్టమైన ప్రణాళికలతో విద్యార్థులు ముందుకు రావాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున కళాశాలలో ఏర్పాటుచేసిన పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం, పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్ ఆఖరి సంవత్సరం విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంప్ ముగింపు సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బీవి ఎస్సీ, ఏ హెచ్ కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు, కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇప్పుడు క్షేత్ర స్థాయిలో ఎన్ఎస్ఎస్ క్యాంపులో పాల్గొనుట ద్వారా ఎంతో అనుభవాన్ని పొందారని, పశు సంపదకు పుట్టిన ఇల్లు అయినటు వంటి నాగర్ కర్నూల్ జిల్లాలో ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు, పాడి పరిశ్రమ రైతులకు లాభసాటిగా ఉండే విధంగా కావలసిన చర్యలను సూచించవలసిందిగా పశు వైద్య విశ్వవిద్యాలయం అధ్యాపక బృందాన్ని కోరారు, పశువులకు ఖనిజలవణ మిశ్రమాల వినియోగం కొరకు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు, అనంతరం పశు వైద్య కళాశాల అసోసియేటెడ్ డాక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో సేవాభావాన్ని పెంపొందించుకోవడానికి ఎన్ఎస్ఎస్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు, నాగర్ కర్నూలు జిల్లాలో మొత్తం 28 గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాలు నిర్వహించి మొత్తం 8వేల పశువులకు చికిత్సలు అందించటం జరిగిందన్నారు. వెటర్నరీ యూనివర్సిటీ డి.ఎస్.ఎ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాలలో రైతులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ చికిత్సలు చేయడం జరిగిందని తెలిపారు, ఈ శిబిరాలు విద్యార్థులకు రైతులకు ఎంతగానో తోడ్పడ్డాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డాక్టర్ జి, వి, రమేష్, విజయ డైరీ డి,డి, ధనరాజ్, ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ కెసిఎస్ రెడ్డి, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ విజయ్, డాక్టర్ గోపాల్, పశు సంవర్ధకశాఖ డాక్టర్లు, పీబీఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే వెంటనే ప్రారంభించాలి

### - రాజపేటలో సర్వేను పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రక్రియను పరిశీలించేందుకు వనపర్తి మండల పరిధిలోని రాజపేట గ్రామంలో పర్యటించారు. పంచాయతీ కార్యదర్శి సర్వే చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ సొంతంగా యాప్ ద్వారా ఒక ఇంటిని సర్వే చేసి పరిశీలించారు. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి చేకూర్చడమే దీని ముఖ్య ఉద్దేశమని కాబట్టి జాగ్రత్తగా వివరాల నమోదు చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే వెంటనే ప్రారంభం కావాలని ఆదేశించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని అన్నారు. సర్వేయర్లు ప్రతిరోజు నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఇళ్ల వద్దకు వెళ్ళినప్పుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇంటి స్థల పత్రాలను సరిగ్గా పరిశీలించాలని చెప్పారు. రాబోయే 15 రోజుల్లో సర్వే పూర్తి కావాలని సూచించారు. జడ్పి సీఈఓ యాదయ్య, తాసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందూలపై దాడులు ప్రమాదకరం




**కోస్గి మేజర్ న్యూస్:** బాంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు ప్రమాద ఘంటికలను సూచిస్తుందని శ్రీ శక్తి పీఠం అధ్యక్షులు శాంతనంద్ పురోహిత్ అన్నారు. శుక్రవారం కోస్గిలో బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా నిర్వహించిన ర్యాలీ లో పాల్గొని మాట్లాడారు.పట్టణంలోని రామాలయం చౌరస్తా నుండి శివాజీ చౌక్ వరకు పట్టణ హిందువులు పెద్దఎత్తున ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాంతనంద్ పురోహిత్ మాట్లాడుతూ హిందువులు అందరూ కులాలను వీడి హిందువులం అనే భావనతో కలిసి ఉండాలని తెలిపారు.హిందువులు ఒక్కతాటిపై ఉంటేనే జీవించే పరిస్థితితులు ఏర్పడ్డాయని అన్నారు. బాంగ్లాదేశ్ లో ఉన్న హిందువులకు కష్టం వస్తే భారత్ కు వస్తారని,భారత దేశంలోబంగ్లాదేశ్ పరిస్థితులు వస్తే హిందువులు ఎక్కడికి వెళ్లాలని అన్నారు.దేశంలో మెజారిటీ ఉన్న హిందువులు భారత దేశంను హిందూదేశంగా ప్రకటించడానికి ఒక్కరు మద్దతు ఇవ్వరు.ఇది హిందువుల ఐక్యతను తెలియజేస్తోందనడనికి నిదర్శనమన్నారు. అనంతరం రఘోత్తమ ఆచార్య మాట్లాడుతూ ప్రతి కుటుంబం నుండి ఒకరు హిందూ సమాజ స్థాపనకు ముందుకు రావాలని అన్నారు.దేశం బాగుంటేనే హిందువులు బావుంటారని,కులాలను పక్కన పెట్టి హిందువుననే భావనతో బ్రతకాలని అన్నారు.మన జోలికి వచ్చిన వారి పట్ల ఎదిరించే విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.బంగ్లాదేశ్ లో ఇస్కాన్ ఆలయాల ధ్వంసం చేయడం దారుణమన్నారు. మన సంస్కృతి,సంప్రదాయాలను పిల్లలకు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందు పరిషత్ నాయకులు,హిందువులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్ జడ్చర్ల ఆద్వర్యంలో గంగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జడ్చర్ల అధ్యక్షులు లగిశెట్టి చంద్రశేఖర్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మేడిశెట్టి రామకృష్ణ, జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పాలాది రామ్మోహన్, కాంగ్రెస్ నాయకులు జనార్ధనరెడ్డి, ఆల్వాల్ రెడ్డి, ప్రవీణ్ , కండె కృష్ణ, జయప్రకాశ్, ప్రదీప్, రాఘవేందర్, బానూరు శ్రీనివాసులు, గొనెల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757